RNI NO : APTEL/2013/54450

నగరనిజం

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562

Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 367 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 26 బుధవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## అసెంబ్లీలో మద్యం విధానంపై రగడ

## బెల్టు షాపుల అంశంపై తీవ్ర వివాదం



హైదరాబాద్ / నగరనిజం : రాష్ట్ర ప్రభుత్వ నూతన మద్యం విధానం, బెల్టు షాపుల వ్యవహారంపై అసెంబ్లీలో తీవ్ర వివాదం నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, "బెల్టు షాపులు తీసేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, బెల్టు షాపులను విచ్చలవిడిగా పెంచారని" ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఆదాయాన్ని పెంచుకోవడం తగదన్నారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్ ఇస్తూ, "బెల్టు షాపులు తెచ్చింది బీఆర్ఎస్ పార్టీనే" అని ఘాటుగా సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ నాయకుల తీరు "దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా" ఉందంటూ ఎద్దేవా చేశారు. ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, "బీఆర్ఎస్ సభ్యుల వైఖరి దొంగనే దొంగా దొంగా అన్నట్లుగా ఉంది" అని విమర్శించారు. "ఎన్నికలకు ముందు బెల్టు షాపులు తొలగిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కొత్త బ్రాండ్లు, కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్తగా బెల్టు షాపులను తీసుకువచ్చింది" అని ఆరోపించారు.

### ఆదాయం పెంచేందుకే మద్యం ధరలు?

రూ. 12 వేల కోట్ల ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతున్నారని బీఆర్ఎస్ సభ్యులు ఆరోపించారు. నూతన మద్యం విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదాయం పెంచుకునేందుకు మద్యాన్ని మార్గంగా ఎంచుకోవడం సరైన విధానం కాదన్నారు.

### "ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే" మంత్రి జూపల్లి

2014లో రూ. 9 వేల కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని, బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నాటికి రూ. 34 వేల కోట్లకు పెంచిందని మంత్రి జూపల్లి ఆరోపించారు. "పదేళ్లలో 400 శాతం పెరిగిన ఈ ఆదాయం ఎలా సాధ్యమైందో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

### "మీ మొహం ఎక్కడ పెట్టుకుంటారు?"

చట్టవిరుద్ధంగా బెల్టు షాపులను పెంచి అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపిన బీఆర్ఎస్ ఇప్పుడు ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం అభ్యంతరకరమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటోందని, ఫామ్‌హౌస్‌లలో మద్యం సేవనాన్ని నిషేధించిందని మంత్రి తెలిపారు. బెల్టు షాపుల అంశంపై అసెంబ్లీలో ఇంకా తీవ్ర చర్చ కొనసాగుతుండగా, ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం ముదిరే అవకాశముంది.

## విద్యావ్యవస్థ పట్ల ప్రభుత్వానికి ప్రాధాన్యత

## మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ / నగరనిజం : గత పదేళ్లలో కుప్పకూలిన విద్యావ్యవస్థను సరి చేస్తున్నామని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి విద్యా, వైద్యం ప్రధానమని స్పష్టం చేశారు. అసెంబ్లీలో మంగళవారం విద్యాశాఖ పద్దులపై జరిగిన చర్చలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 79 అదనపు పాఠశాలలను పునరుద్ధరించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా రంగం దెబ్బతిన్నదని, అప్పటి మంత్రులు కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డి సూచనలు చేసినా, అప్పటి సీఎం స్పందించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశామని గుర్తుచేశారు. విద్యా వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేయడానికి సమయం అవసరమని తెలిపారు. ఈ చర్చలో ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని చెప్పడం సత్యదూరమైన ఆరోపణ అని విమర్శించారు. తమ ప్రభుత్వం 26 వేల ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందని, అందులో 8 వేల ఉద్యోగాలు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల నియామకాలు గురుకులాల ద్వారా జరిగాయని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూతపడ్డ 1913 ప్రభుత్వ స్కూళ్ల గురించి మౌనం పాటిస్తూ, 79 స్కూళ్లు తెరిచామని చెప్పడం హాస్యాస్పదమని హరీశ్ రావు పేర్కొన్నారు.

## కృషి, పట్టుదల, క్రమశిక్షణతో విద్యార్థుల భవిష్యత్తు వెలుగొందాలి -కలెక్టర్



మేడ్చెల్ మల్కాజిగిరి /నగరనిజం: పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదువుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు. మంగళవారం కూకట్‌పల్లి మండలంలోని బృందావన్ కాలనీలో తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చదివి విజయం సాధించాలని, భవిష్యత్తులో ఏ కోర్సు చదవాలనే లక్ష్యాన్ని నిర్ధారించుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి ఆకాంక్షలు, లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించాలని ప్రేరేపించారు. అనంతరం భోజనశాలను పరిశీలించి, విద్యార్థులకు తగినన్ని టేబుళ్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందుతోందా అనే విషయాన్ని పరిశీలించి, రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటించే విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించాలన్నారు. స్టోర్‌రూంలోని వంట సామగ్రిని పరిశీలించి, తడి తగలకుండా నిల్వ చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్‌లో ఉన్న గ్రూపుల గురించి ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు భవిష్యత్తులో చదువుకునే కోర్సులపై మార్గదర్శకం ఇవ్వడంతో పాటు అవసరమైన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచాలని సూచించారు. పాఠశాల భవన అద్దెల్లో 5 శాతం మినహాయించి, చిన్న చిన్న మరమ్మత్తులు చేయించుకోవాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. అనంతరం బాలానగర్‌లోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని కూడా సందర్శించిన కలెక్టర్, విద్యార్థులతో మాట్లాడి మిగిలిన పరీక్షలు కూడా విజయవంతంగా రాయాలని, మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈఓ కాంతమ్మ, కూకట్‌పల్లి తహసీల్దారు స్వామి, కాలేజీ ప్రిన్సిపల్ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాల్లో వైద్య సేవల మెరుగుదలపై జిల్లా కలెక్టర్ ఆదేశాలు



మేడ్చల్ మల్కాజిగిరి/నగరనిజం : పల్లె దవాఖానాల్లో ఒపి పేషంట్ల సంఖ్యను పెంచేలా వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్‌ను కలెక్టర్ గౌతం ఆదేశించారు. మంగళవారం కూకట్ పల్లి మండలంలోని హౌజింగ్ బోర్డు 4వ ఫేజ్‌లో గల పల్లె దవాఖానాను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మెడికల్ ఆఫీసర్లు తప్పనిసరిగా విధుల్లో ఉండాలని సూచించారు. వెంటనే మెడికల్ ఆఫీసర్లను నియమించాలని ఆదేశిస్తూ, ప్రతిరోజు ఎంత మంది ఒపి పేషంట్లు వస్తున్నారో తెలుసుకున్నారు. పల్లె దవాఖానాల్లో అందించే వైద్య సేవల రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ వివరాలను అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. రోజుకు రక్తపరీక్షలకు నమూనాలు ఎంత తీసుకుంటున్నారనే అంశంపై వివరాలు సేకరించారు. మందుల గదిని తనిఖీ చేసి, మందుల నమోదు రిజిష్టర్లు, పేషంట్లకు అందించిన మందుల వివరాలను పరిశీలించారు. గత నాలుగు నెలలుగా మందుల పంపిణీ రికార్డులు సక్రమంగా లేవన్న కారణంగా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కూకట్ పల్లి బాలాజీ నగర్ బస్తీ దవాఖానాను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడి వైద్య సిబ్బంది సంఖ్య, అందించే సేవలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ల్యాబ్ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి, ప్రత్యేక విభాగాలకు వచ్చే రోగులకు అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెలిమెడిసిన్ సేవల అమలును కంప్యూటర్లో పరిశీలించిన కలెక్టర్, ప్రతిరోజు ఒపి పేషంట్ల నమోదును ట్యాబ్ ద్వారా తనకు నివేదించాలని డిఎం అండ్ హెచ్ఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరీ, కూకట్ పల్లి తహసీల్దారు స్వామి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధిష్ఠానం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా



హైదరాబాద్ / నగరనిజం : కాంగ్రెస్ అధిష్ఠానం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం ఉండే అవకాశం ఉంది. ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్లో ఐదింటిని భర్తీ చేసే అవకాశముందని తెలుస్తోంది. అందులో ఇద్దరు బీసీలు, ఇద్దరు రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారు, ఒక ఎస్సీ సామాజికవర్గానికి చెందిన నేతకు అవకాశం దక్కనున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరణ తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అభిప్రాయాలను సేకరించింది. రెడ్డి సామాజికవర్గం నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉంది. అయితే వీరిలో ఇద్దరికి మాత్రమే అవకాశం దక్కనుంది. బీసీ సామాజికవర్గం నుంచి ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, మున్నూరుకాపు సామాజికవర్గానికి చెందిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంత్రులుగా అవకాశం పొందే అవకాశం ఉంది. ఎస్సీ సామాజికవర్గం నుంచి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు అమాత్య పదవి దక్కే అవకాశముందని చెబుతున్నారు. అయితే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీనికి వ్యతిరేకంగా ఉన్నట్లు సమాచారం. అదే జిల్లా నుంచి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు అవకాశం ఇవ్వాలని కొందరు పట్టుపడుతున్నారు. వివేక్ కాంగ్రెస్‌లో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఢిల్లీ అధిష్ఠానం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఆరో మంత్రి పదవి బంజారాలకా, ముస్లింలకా ఇవ్వాలన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ముస్లిం మైనార్టీల్లో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఎస్టీల్లో బంజారాలకే అవకాశం ఇస్తే, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే ఆరో మంత్రిపదవి భర్తీ ఇప్పుడు జరుగుతుందా లేదా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. మంత్రివర్గంలో చోటు దక్కని వారికి డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్, విప్ పదవులను ఇచ్చి బుజ్జగించే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఢిల్లీ పర్యటన ముగించుకుని మంగళవారం హైదరాబాద్ చేరుకున్నారు. అధిష్ఠానం పెద్దలతో మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ బలోపేతంపై చర్చించినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. మంగళవారం రాష్ట్రానికి చెందిన ఎంపీలతో సమావేశమై రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించినట్లు సమాచారం.

## సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో 357 అబాండన్డ్ వాహనాల లేలం

## - సైబరాబాద్ పోలీసు కమిషనర్-

సైబరాబాద్ /నగరనిజం: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని మొయినాబాద్ పోలీసు స్టేషన్ గ్రౌండ్స్‌లో 357 అబాండన్డ్/అన్‌క్లెయిమ్డ్ వాహనాలు నిల్వ ఉన్నాయి. ఈ వాహనాలను సైబరాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీసు చట్టం - 2004 సెక్షన్ 6(2), 7 మరియు హైదరాబాద్ సిటీ పోలీసు చట్టం సెక్షన్ 39, 40, 41 ప్రకారం ఆన్‌లైన్/ఓపెన్ పబ్లిక్ లేలం ద్వారా విక్రయించేందుకు పోలీసు విభాగం సిద్ధమైంది. ఈ వాహనాలపై ఎవరైనా యజమానుల హక్కులు లేదా హైపోథికేషన్ హక్కులు కలిగి ఉంటే, నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుండి 6 నెలల లోపు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. గడువు ముగిసిన తరువాత ఈ వాహనాలను లేలం నిర్వహించనున్నారు. వాహనాల వివరాలు మొయినాబాద్ పోలీసు స్టేషన్ గ్రౌండ్ వద్ద రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నందూరు వీరలింగం (9490617317) ఆధ్వర్యంలో అందుబాటులో ఉంటాయి. అదనపు సమాచారం కోసం www.cyberabadpolice.gov.in వెబ్‌సైట్ సందర్శించవచ్చు.

# కనపాక అభిషేక్‌కు ఉప్పల అభినందన



హైదరాబాద్/నగర నిజం: స్పెయిన్‌లోని ఆస్టూరియస్‌లో జరిగిన ఇబెర్డ్రోలా స్పానిష్ జూనియర్ ఓపెన్ -2025 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత క్రీడాకారుడు కనపాక అభిషేక్ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచాడు. బ్యాడ్మింటన్ యూరోప్ జూనియర్ సిర్క్యూట్‌లో భాగంగా జరిగిన జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ ఫైనల్లో, అతను కెనడాకు చెందిన ఆషర్ బెడిను 21-9, 21-12 తేడాతో ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ విజయాన్ని పురస్కరించుకొని, నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో అభిషేక్‌కు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు, మేడ్చల్ మల్కాజ్‌గిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని అభిషేక్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ... అభిషేక్ విజయం యువ క్రీడాకారులకు ప్రేరణ నివ్వాల్సిన సంఘటన అని పేర్కొన్నారు. అలాగే, అభిషేక్‌కు శిక్షణ అందించిన మేడ్చల్ మల్కాజ్‌గిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ వికాస్ హర్షను కూడా ఆయన అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం క్రీడలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని శ్రీనివాస్ గుప్త తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల మద్దతును అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన అన్నారు. కనపాక అభిషేక్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలుచుకున్న తర్వాత జాతీయ ర్యాంకింగ్స్‌లో 20వ ర్యాంక్ సాధించడం విశేషం.

# గుండెపోటుతో పాస్టర్ రెవరెండ్ పాల్‌రెడ్డి మృతి

- శంషాబాద్ (మం) లోని రాయన్నగూడ హెర్మోన్ చర్చ్ లో దైవ సేవకులుగా కొనసాగుతున్న పాల్ రెడ్డి
- పాల్ రెడ్డి భౌతిక కాయానికి ఘనంగా నివాళి అర్పించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్లు



రాజేంద్రనగర్, మార్చి 25(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని రాయన్నగూడ హెర్మన్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ పాల్ రెడ్డి (57) గుండెపోటుతో మరణించారు. శంషాబాద్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు పాస్టర్ పాల్ రెడ్డి దైవ సేవకులుగా కొనసాగుతూ గుండెపోటుతో మృతి చెందడం పట్ల రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు పాస్టర్ల సంఘం నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కాలనీ లోని పాల్ రెడ్డి నివాసంలో ఆయన భౌతిక కాయానికి వారు ఘనంగా నివాళి అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పాస్టర్ పాల్ రెడ్డి గత కొంత కాలం క్రితం శంషాబాద్ కు వలస వచ్చి ఎయిర్ పోర్ట్ కాలనీలో స్థిరపడ్డారు. ఈ మేరకు శంషాబాద్ మండలం లోని రాయన్నగూడ వద్ద ఎర్మోన్ చర్చ్ ను స్థాపించి దైవ సేవకులుగా కొనసాగుతూ సేవలందిస్తున్నారు. ప్రస్తుతం రెవరెండ్ పాల్ రెడ్డి శంషాబాద్ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపకులుగా కొనసాగుతున్నారు. అయితే దైవ సేవకులుగా సేవలందిస్తున్న రెవరెండ్ పాస్టర్ పాల్ రెడ్డి (57) కు ఉన్నట్లుండి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు శంషాబాద్ సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆలస్యం కావడంతో ఆయన కన్నుమూశారు. ఈ నేపథ్యంలో క్రిస్టియన్ లీడర్ బ్రదర్ సాయిలు, రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట మండలాలకు చెందిన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కే సుందర్ పాల్, రెవరెండ్ జోసెఫ్ చావ్లా, రెవరెండ్ సేతు సురేందర్, రెవరెండ్ గ్లోరీ బాబు, రెవరెండ్ సామ్యూల్ ప్రసాద్, పాస్టర్ ప్రకాశం, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన రెవరెండ్ ఈ మనోహరం, రెవరెండ్ జేపీ పాల్, రెవరెండ్ సిహెచ్ సునీల్ సామ్యూల్, రెవరెండ్ పాల్ దేవరాజ్, రెవరెండ్ రాజారామ్, రెవరెండ్ ప్రణీత్ బాబు, పాస్టర్ లీనా కుమారి, రెవరెండ్ గుంటి డానియల్, రెవరెండ్ క్రిస్టఫర్, రెవరెండ్ బట్టు శ్రీకాంత్, పాస్టర్ సిహెచ్ దినకర్, రెవరెండ్ భాస్కర్, పాస్టర్ రాజు, పాస్టర్ జాన్సన్, పాస్టర్ థామస్, పాస్టర్ జాన్, పాస్టర్ గిద్యోన్, పాస్టర్ కుమార్ నాయక్, పాస్టర్ కృపాపాల్, పాస్టర్ లీలమ్మ, పాస్టర్ నరేందర్, బ్రదర్ అపా రెడ్డిగూడెం భీమయ్య (సీనియర్ జర్నలిస్ట్), డేనియల్ తదితరులు శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ లోని దివంగత పాల్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి ఘనంగా నివాళి అర్పించారు. దైవ సేవకులుగా పాల్ రెడ్డి నిస్వార్ధంగా సేవ చేశారని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. యేసయ్య సేవలో పాల్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరించే వారని వారు పేర్కొన్నారు. మరోవైపు రాయన్నగూడ వద్ద చర్చి నిర్మాణం విషయంలో ఎన్నో అడ్డంకులు ఎదురైనప్పటికీ పాస్టర్ రెవరెండ్ పాల్ రెడ్డి ఎంతో ధైర్యంగా ఎదుర్కొని నిలబడ్డారని వారు గుర్తు చేశారు. ఈ విషయంలో బ్రదర్ సాయిలు పాస్టర్ పాల్ రెడ్డికి ఇంతకాలం సహాయ సహకారాలు అందించారని అభినందించారు. అయితేదైవ సేవలో కొనసాగుతున్న పాస్టర్ జాన్ రెడ్డి గుండెపోటుతో హఠాత్తుగా దుర్మరణం చెందడం విచారకరమన్నారు.

**• ఘనంగా పాల్ రెడ్డి సమాధి కార్యక్రమం**

గుండెపోటుతో మృతి చెందిన రెవరెండ్ పాస్టర్ పాల్ రెడ్డి భౌతికకాయానికి దైవజనుల కన్నీటి నివాళి మధ్యన రెవరెండ్ స్తుతి కుమార్ పర్యవేక్షణలో రెవరెండ్ కే సుందర్ పాల్, రెవరెండ్ సామ్యూల్ ప్రసాద్ సమాధి కార్యక్రమాన్ని నిర్వహించారు.

**• మార్చి 31న రాయన్నగూడ చర్చిలో జ్ఞాపకార్థ కూడిక**

గుండెపోటుతో మృతి చెందిన రెవరెండ్ పాల్ రెడ్డి జ్ఞాపకార్థ కూడిక మార్చి 31వ తేదీన శంషాబాద్ మండలం లోని రాయన్నగూడ చర్చిలో జరుగుతుందని చర్చి సంఘ సభ్యులు ప్రకటించారు. 31వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమానికి దైవజనులంతా హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# శంషాబాద్ డీసీపీ రాజేష్ ను కలుసుకున్న పారేపల్లి శ్రీనివాస్ గౌడ్

- తొండుపల్లి వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన డీసీపీ రాజేష్
- డీసీపీ రాజేష్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేత పారేపల్లి శ్రీనివాస్ గౌడ్







రాజేంద్రనగర్, మార్చి 25(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత పారేపల్లి శ్రీనివాస్ గౌడ్ శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి కావడంతో తొండుపల్లి వద్ద ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన డీసీపీ దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం నాడు స్థానిక మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు స్థానిక నేతలుశంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ గౌడ్ డీసీపీ రాజేష్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ గౌడ్.... శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తి కాకపోవడంతో ట్రాఫిక్ సమస్య తలనొప్పిగా మారిందని డీసీపీ దృష్టికి తీసుకొచ్చారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి కి తోడు తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డు టోల్గేట్ జంక్షన్ కావడంతో ఇక్కడ ప్రతిరోజు వాహనాల రద్దీ నెలకొంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం సత్వరమే చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ డీసీపీ రాజేష్ కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన డీసీపీ.... సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. డీసీపీ ని కలిసిన వారిలో స్థానిక నేతలు పెంటయ్య తదితరులు ఉన్నారు.

# తొండుపల్లి అభివృద్ధికి రెండు కోట్ల నిధులు ఇవ్వండి - మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్

- నిధుల కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న లావణ్య శ్రీనివాస్ గౌడ్
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, మార్చి 25(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి లో వివిధ అభివృద్ధి పనుల కోసం రెండు కోట్ల నిధులు మంజూరు చేయాలని స్థానిక మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల్లో 90 శాతం మేర పనులు పూర్తి చేసినట్లు, మిగిలిన పనుల పూర్తి కోసం రెండు కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిధుల మంజూరుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో తొండుపల్లి 10,11 వార్డులకు చెందిన మాజీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పారేపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తొండుపల్లి పరిధిలోని 10 ,11 వార్డుల్లో వివిధ అభివృద్ధి పనుల కోసం రెండు కోట్ల నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. నిధులు లేకపోవడంతో తమ వార్డుల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామని వారు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... తొండుపల్లి ప్రాంత అభివృద్ధి కోసం త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు దొడ్డ పెంటయ్య, కొండ దర్శన్ గౌడ్, రాచమల్ల విశ్వనాథం, సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ మండల కేంద్రంలో ఆశా వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ




నారాయణపేట, మార్చి 25, ( నగర నిజం ): ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారము రోజు మరికల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నుండి ఇందిరా గాంధీ చౌక్ వరకు ర్యాలి చేసి ఇందిరా గాంధీ చౌక్ లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈనెల 24న జరిగిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసు చేత కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకొని ఆశా వర్కర్లను అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ ఈరోజు ఈ నిరసన తెలిపారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ముఖ్యవక్తాగా పాల్గొని మాట్లాడారు ఆశా వర్కర్లు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కాదని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనుపెస్టోలో పేర్కొన్నట్లు 18 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని అడుగుతుంటే ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించటం సరైనది కాదని ఆయన అన్నారు .తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంఘటిత ,అసంఘటిత స్కీమ్ వర్కర్ల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఎక్కడకక్కడ నిర్బంధిస్తున్నదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలన లో ప్రజా సమస్యలు తెలుపుకునే హక్కు కూడా లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో ఆశా వర్కర్లు శాంతియుతంగా తమ తమ సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ను కలవడానికి చలో హైదరాబాద్ నిర్వహిస్తుంటే ప్రభుత్వం నిర్బంధకాండను ప్రయోగించడం సరైన పద్ధతి కాదని దానిని విరమించుకొని ఆశ వర్కర్లతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆశా వర్కర్ల ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా రూపకల్పన చేసి ఈ రాష్ట్రాన్ని స్పందింప చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ మరికల్ మండల నాయకులు అనురాధ,కవిత, నిర్మల ,అంబిక, నర్మధ, భాగ్యలక్ష్మి భారతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ సంత బజారు వేలంపాట రూ, 2 లక్షల 75 వేలు

- దక్కించుకున్న దేవరాజు గౌడ్
- ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు



**నారాయణపేట, మార్చి 25,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నాడు సంత బజారు వేలంపాట కార్యక్రమాన్ని ధన్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సంత బజారు వేలంపాట కార్యక్రమానికి ధన్వాడ మండల ఎంపీడీవో హాజరయ్యారు. ఈ సంత బజార్ వేలంపాట లో బాలరాజు, గోపి, దేవరిరాజు గౌడు లు హాజరయ్యారు. ధన్వాడ సంత బజార్ వేలంపాటలో రూ, రెండు లక్షల 75 వేల రూపాయలు వేలంపాటను దక్కించుకున్నారు. ఈ వేలంపాట కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.**

# ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వ దమన కాండను నిరసిస్తూ రాస్తారోకో



- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం మండల నాయకురాలు రేణుక

కొల్లాపూర్ మార్చి 25 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) మంగళవారం ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పాన్గల్ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలపై వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆశా వర్కర్ల హక్కుల కోసం నిన్న హైదరాబాద్ వెళ్లిన మహిళలని చూడకుండా అక్రమంగా అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్లో నిర్బంధించి, అర్ధరాత్రి అరెస్టులు చేసిన, వీటన్నింటిని సేదించుకుంటూ హైదరాబాద్ వెళ్ళిన ఆశాలపై కాళ్లు బూట్లతో తన్ని, సొమ్మసిల్లి పడిపోయిన విడవకుండా అత్యంత కర్కశంగా వ్యవహరించింది. ప్రజాస్వామ్యంలో అందరికీ అడిగే హక్కు ఉంది. ప్రజాస్వామ్యం అంటే, ప్రజా పరిపాలనఇదేనా అని ప్రశ్నించారు. హక్కులు అడుగుతే అర్ధరాత్రి అరెస్టులు, నిర్బంధాలు, లాఠీచార్జిలా ఇలాంటి ప్రభుత్వాలను కార్మిక వర్గం ఇంటికి పంపిన చరిత్రలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. ఆశా వర్కర్ల హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ పాన్గల్ మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితునికి 25 సం.ల కఠిన కారాగార జైలు శిక్ష

- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్
- బాధితురాలికి 05 లక్షల పరిహారం.




నారాయణపేట,మార్చి 25,( నగర నిజం):మంగళవారం రోజు నారాయణపేట జిల్లా కోర్టులో ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న వేముల అభిలాష్ అనే వ్యక్తిపై నేరము నిరూపనైనందున నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవ శ్రీ మహ్మద్ అబ్దుల్ రఫీ గారు నిందితుడికి 25 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు, 60,000/- వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. మరియు బాధితురాలికి 05 లక్షల పరిహారం ఇవ్వాలని సూచించారు.

## కేసు వివరాలు

నారాయణపేట మండలానికి చెందిన మైనర్ బాలికను వేముల అభిలాష్ %o/శీ% వేముల కుమార్, వయస్సు 21 సంవత్సరాలు, బుద్వేల్, రాజేంద్రనగర్, హైదరాబాద్ కి చెందిన వ్యక్తి ఇంతకుముందు హైదరాబాద్ బుద్వేల్ లో పనిచేస్తున్న సమయంలో మా అమ్మాయిని ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించిన వ్యక్తి 01/03/ 2024 నాడు మా అమ్మాయి కర్ణాటక, అన్వూర్ దగ్గర మా బంధువుల పెళ్ళికి వెళ్లి సాయంత్రం ఐదు గంటల సమయంలో నారాయణపేట కొత్త బస్టాండ్ లో ఉండగా అభిలాష్ అనే వ్యక్తి మా కూతురికి మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసి బుద్వేల్ లో ఒక ఇంట్లో ఉంచి మైనర్ బాలికపై పలు మార్లు అత్యాచారం చేయడం జరిగిందని తండ్రి ఫిర్యాదు మేరకు 02.03.2024 నాడు నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేయగా, సిఐ శివ శంకర్ గారు కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. డిఎస్పీ నల్లపు లింగయ్య సూచన మేరకు ఏఎస్ఐ%×% కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బి. కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ విజయ్ కుమార్, హెచ్ జి మీర్జా బేగ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరము నిరూపన అయినందున తేది:25.03.2025 నాడు నిందితునికి 25 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు 60 రూపాయల జరిమానా విధించడం జరిగింది మరియు బాధితురాలికి 05 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని తీర్పు వెలువరించడం జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను, అమ్మాయిలను వేధించిన హింసించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# వాయిదా పడ్డ ధన్వాడ గ్రామపంచాయతీ దుకాణాల టెండర్‌లు

- ధన్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి తో అఖిలపక్ష నాయకుల వాగ్వివాదం
- జిల్లా స్థాయి అధికారి సమక్షంలోనే దుకాణాలు టెండర్లు వేయాలి
- అధికారులకు వినతి



నారాయణపేట,మార్చి 25, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీకి సంబంధించిన దుకాణాలకు టెండర్లను జిల్లా స్థాయి అధికారుల సమక్షంలోనే నిర్వహించాలని ధన్వాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జుట్ల లక్ష్మయ్య, చిట్టెం రాఘవేందర్ రెడ్డి నరేందర్ ల సమక్షంలో వినతి పత్రాన్ని మండల ఎంపిడిఓ సాయి ప్రసాద్ కు అందజేశారు. అధికార పార్టీకి చెందిన నాయకులు జిల్లాస్థాయి అధికారి సమక్షంలోనే టెండర్లు వెయ్యాలంటూ పట్టారు. ఏ జీవో ప్రకారం టెండర్లు వేస్తున్నారు. చూయించాలంటూ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుతో వావివాదం పెట్టుకున్నారు. చివరకు ధన్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలాంటి సమాధానం చెప్పలేకపోయారు. అఖిలపక్ష నాయకులు బిజెపి నాయకులు ఉదయభాను, రామచంద్రయ్య, పి వెంకటేష్, ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులు వచ్చేంతవరకు టెండర్లు వేయకూడదు అంటూ మండల ఎంపీడీవో, మండల ఈ ఓ పి ఆర్ డిల కు వివరించారు. చివరకు ధన్వాడ ఎంపీడీవో సాయిప్రసాద్ జిల్లాస్థాయి అధికారులతో ఫోన్లో మాట్లాడారు చివరకు దన్వాడ గ్రామపంచాయతీ దుకాణాల టెండర్లు వాయిదా వేశారు.

# పారిశుద్ధ కార్మికులకు ఐదు నెలల నుండి వేతనాలు లేవు

- ఇబ్బందుల్లో కార్మికులు
- ఏఐటియుసి పేట జిల్లా ఉపాధ్యక్షులు పి. వెంకటేష్





నారాయణపేట, మార్చి 25,( నగర నిజం):పారిశుద్ధ కార్మికులకు ఐదు నెలల నుండి వేతనాలు లేక రోడ్డున పడ్డారని ఏఐటియుసి పేట జిల్లా ఉపాధ్యక్షులు పి. వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి కార్మికులకు అనే ఇబ్బందులకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వివిధ జిల్లాలో మురికివాడలో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు అందలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. చాలీసాలతో రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతున్న ఎన్ని పోరాటాలు ఎన్ని సమ్మెలు చేసినా కార్మికుల బాధలను పట్టించుకోవడంలేదని అదేవిధంగా ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఏడు దాకా పనిచేసిన కార్మికులకు నెలసరి వేతనాలు ఈయుకుండా పనిచేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ జిల్లాలో వివిధ మండలాల్లో వివిధ గ్రామాల్లో పని చేసిన కార్మికులకు తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# 100 మంది నిరుపేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ

- 5 సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలు చేస్తున్న షేక్ అబ్దుల్ జాంగిర్



మార్చి 25,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి గ్రామంలోని 100 మందికి పైగా పేద ముస్లింలకు చీరలు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు షేక్ అబ్దుల్ జాంగిర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రతి ఒక్కరూ ఆనందంగా పండగ జరుపుకోవాలనే ఉద్దేశంతో పేద ముస్లిం మహిళలను గుర్తించి, వారిలో వందమందికి పైగా తన వంతు సహాయంగా చీరలు పంపిణీ చేశామని చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా తన వంతు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని, అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా తనవంతు సహాయంగా పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశామని షేక్ అబ్దుల్ జాంగిర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహేర్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# “అక్కను వేధిస్తున్నాడని హత్య”

- నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచిన పోలీసులు








మహేశ్వరం మార్చి 25 (నగరనిజం) :కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కందుకూర్ సిఐ కె సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సరస్వతి గూడా గ్రామానికి చెందిన మోలగాని సుధాకర్ అదే గ్రామానికి చెందిన శమంత అలియాస్ శశికళ తో చనువుగా ఉండేవాడు. తర్వాత శమంతకు వేరే వ్యక్తితో వివాహం జరగడంతో భర్త గుండెపోటుతో మరణించాడు. అప్పటినుండి శమంత తన కూతురితో కలిసి సరస్వతి గూడలోనే నివాసం ఉంటుంది. మొదటి నుండి పరిచయమున్న సుధాకర్ శమంతను పెళ్లి చేసుకుంటానని చెప్పి తనతోనే ఉంటూ మాట్లాడుతున్నాడు. ఈ తతంగం మొత్తం ఇంతలోనే శమంత వాళ్ళ అన్నదమ్ములకు తెలిసిపోయింది రెండు మూడు సార్లు సుధాకర్ శమంతను ఇద్దరినీ మందలించి వదిలేశారు. తర్వాత శమంతకు డబ్బు అవసరం కాక సుధాకర్ దగ్గర అప్పుగా తీసుకుంది ఈనెల 23వ తారీఖు నాడు సుధాకర్ డబ్బులు విషయంపై శమంత ఇంటికి వెళ్లి కత్తితో డబ్బులు అడుగుతుండడంతో పక్కనే ఉన్న అన్నదమ్ములతో గొడవ జరిగింది డబ్బులు విషయంలో జరిగిన గొడవతో పాటు శమంతతో చనువుగా ఉంటున్న సుధాకర్ ను ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 23వ తేదీ నాడు లేమూర్ సమీపంలో అతి దారుణంగా మొలగాసి సుధాకర్ ను హత్య చేసి నిందితులు పరారయ్యారు. కందుకూరు పోలీసులు ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టి అదుపులోకి తీసుకొని మంగళవారం మహేశ్వరం కోర్టులో హాజరు పరచామని కందుకూర్ సిఐ కే సీతారాం తెలిపారు.

# అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా ఆశ వర్కర్ల నిరసన



నారాయణపేట మార్చి 25,( నగర నిజం): తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిన్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆశ కార్యకర్తలు శాంతియుతంగా నిరసన ధర్నా చేస్తుంటే పోలీసులు దౌర్జన్యంగా అక్రమంగా మహిళలు అని చూడకుండా అక్రమ అరెస్టు చేయడానికి నిరసిస్తూ మంగళవారం నారాయణపేట మండలం కోటకొండ భగత్ సింగ్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. అనంతరం ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాలు రాధిక మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వానికి తెలియజేయాలని శాంతియుతంగా నిరసన చేసే హక్కు ? కూడా మాకు లేదా అని ప్రశ్నించారు గ్రామాల్లో 24 గంటలు పని చేస్తూ నిరంతరం పేద ప్రజలకు సేవ ?చేయడమే మేము చేసిన పాపమా అని ప్రశ్నించారు. మాకు కుటుంబాలు పిల్లలు ఉన్నారు . 24 గంటలు పని చేసుకుంటూ ఉంటే మా కుటుంబాలతో ఎప్పుడు గడపాలని ప్రశ్నించారు. ఇచ్చే కొద్దిపాటి జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకపోవడంతో మేము ఎలా బతకాలని అన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాధిక భాగ్య పద్మ అంజమ్మ నరసమ్మ కృష్ణవేణి కల్పన జయమ్మ వెంకటేశ్వరి రేణుక పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డ్ నిబంధనను తొలగించాలి : ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 25 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) : రాష్ట్రంలోని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం పేరుతో నిరుద్యోగ యువకులను దగా చేస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర విమర్శించారు. హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో వారు ప్రభుత్వ తీరును ఖండించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాస పథకంకు దరఖాస్తు చేసుకోవాలి అంటే రేషన్ కార్డు తప్పనిసరి అని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి నేటి వరకు రేషన్ కార్డులు జారీ చేయలేదని ఆరోపించారు. గత 11 సంవత్సరాలగా యువకులకు రేషన్ కార్డులో పేరు కూడా లేదని, ఇలాంటి తరుణంలో యువత ఎలా దరఖాస్తులు చేసుకుంటారని వారు ప్రశ్నించారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే చాలా తక్కువ మందికి దరఖాస్తు చేసుకునే అర్హత ఉంటుందని తెలిపారు. రేషన్ కార్డు లేని నిరుద్యోగ యువకుల గురించి ప్రభుత్వం స్పష్టం వైఖరి కనబర్చాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తులు రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారులు, రాజీవ్ యువ వికాస పథకంకు దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవ కేంద్రాలకు వెళ్తే,ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియలో గత ప్రభుత్వం లో దరఖాస్తు మూలంగా రిజెక్ట్ అవుతున్నాయన్నారు. వాస్తవానికి గత ప్రభుత్వం లో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారికి నేటికీ ఎటువంటి పథకం ద్వారా లబ్ధి చేకూరలేదని వారు అన్నారు. కేవలం పాలకులు మాటల గారడీతో కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. కేటాయింపులు వేరు... నిధుల మంజూరు వేరు అనేలా వ్యవహరించిన పాలకుల తీరు సిగ్గు చేటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మన యువత పాత్ర, త్యాగాలు మరువలేనివని, తెలంగాణ సాధించుకున్న తరువాత వారి పట్ల గత ప్రభుత్వం “నది దాటే వరకు ఓడ మల్లయ్య, దాటిన తర్వాత బోడ మల్లయ్య” అనే విధంగా ప్రవర్తించిందని ఇటీవల బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారని, మరి గత ప్రభుత్వంలా యువతను మోసం చేస్తే కాంగ్రెస్ కు అదే పరిస్థితి వస్తుందని వారు హెచ్చరించారు. కాబట్టి ఇప్పటికైనా రేషన్ కార్డు లేకున్నా రాజీవ్ యువ వికాస్ పథక దరఖాస్తుకు అనుమతించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాల కొరకు ఆన్లైన్ అప్లికేషన్ పరిశీలన

- మండల విద్యాధికారి శ్రీ బాలాజీ



నారాయణపేట, మార్చి 25,( నగర నిజం): నారాయణపేట మండలంలో మొత్తము 7 పాఠశాలలు పీఎం శ్రీ పాఠశాలల కొరకు ఆన్లైన్లో వివరాలను నమోదు చేయడం జరిగింది. వాటిలో నేడు జడ్పీహెచ్ఎస్ కొల్లంపల్లి జడ్పీహెచ్ఎస్ జాజపూర్ పీఎం శ్రీ పాఠశాల కొరకు ఆన్లైన్ అప్లికేషన్ లోని వివరాలను మండల విద్యాధికారి శ్రీ బాలాజీ మరియు వారి టీం శ్రీకాంత్ రాములు ఆన్లైన్లో అప్లై చేసినటువంటి పీఎం శ్రీ పాఠశాల కొరకు అప్లికేషన్ లోని వివరాలను పరిశీలించడం జరిగింది. ఈ క్రింది వివరాలను పరిశీలించడం జరిగింది. పాఠశాల విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల సంఖ్య ఎలక్ట్రిసిటీ పీఎం పోషణ్ స్కీం టాయిలెట్స్ కిచెన్ గార్డెన్ స్కూల్ బిల్డింగ్ లైబ్రరీ తల్లిదండ్రుల సమావేశాలు తరగతి గదులు లర్నింగ్ మెటీరియల్ టి ఎల్ ఎం కంప్యూటర్స్ జాతీయస్థాయిలో అవార్డులు వివరాలను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ , శ్రీకాంత్ రాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, హెచ్ భాను ప్రకాష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం
26 బుధవారం,మార్చి,2025

# సర్పంచ్ యాలాల శ్రీనివాస్ పూజ కార్యక్రమం



రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని బాచుపల్లి గ్రామ శివారులో ఉన్న దర్గా సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న మసీదుకు మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ పూజ కార్యక్రమం నిర్వహించి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద ఎండీ రషీద్ గ్రామస్తులు కే శ్రీశైలం చెన్నయ్య తామస్ రెడ్డి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం మార్చి 25 (నగర నిజం)

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

- రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి
- సైబర్ నేరాల పట్ల మీరు, మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి
- గుర్తుతెలియని, అపరిచితుల వ్యక్తుల యొక్క మాటలు నమ్మి మోసపోవద్దు
- నారాయణపేట షి టీమ్ పోలీసులు




నారాయణపేట, మార్చి 25, ( నగర నిజం): నారాయణపేట జిల్లా కేంద్రంలోని టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్లోలి విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది అని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కర చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే లిడయల్ 100 లేదా షి టీమ్ 8712670398 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని లిషి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మేడం యామిని, మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మతసామరస్యంతో మెలగాలి

## - శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్-

- రంజాన్ పండుగ నేపథ్యంలో శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో శాంతి సమావేశం
- హాజరైన ముస్లిం మత పెద్దలు, రాజకీయపక్షాల నేతలు





రాజేంద్రనగర్, మార్చి 25(నగరనిజం ప్రతినిధి):పండుగలు ఐకమత్యానికి ప్రతీక వంటివని అందువల్ల రంజాన్ పండుగను మతసామరస్యంతో జరుపుకోవాలని శంషాబాద్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ పిలుపునిచ్చారు. రంజాన్ సందర్భంగా ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆయన సూచించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు అధ్యక్షతన డీసీపీ కార్యాలయం లో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శంషాబాద్ జోన్ పరిధిలోని ఆర్.జి.ఐ.ఏ, శంషాబాద్ రూరల్, కొత్తూరు, నందిగామ పోలీస్ స్టేషన్ల కి చెందిన ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు తదితర సిబ్బంది తో పాటు ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన మత పెద్దలు, రాజకీయపక్షాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన శంషాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్.... రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగలు మతసామరస్యానికి ప్రతీక వంటివన్న రామ్ కుమార్.... శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. రంజాన్ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఏసీపి శ్రీనివాసరావు, ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు, శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, కొత్తూరు, నందిగామ ఇన్స్పెక్టర్ల తో పాటు ఆయా పోలీస్ స్టేషన్ల కి చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు, ముస్లిం మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

# కెసిఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేసిన బండిసంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

- మండల ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 25 నగర నిజం : కెసిఆర్ పై తప్పుడు ఆరోపణలు చేసిన బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్లపురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్లాపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రింటింగ్ చేసి దొంగనోట్లు పంచారంటూ స్థాయిని మరిచి నిరాధారణ వాక్యాలతో కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతిసేలా మాట్లాడి ప్రజలకు తప్పుడు సాంకేతలు ఇస్తున్న కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు బందు అధ్యక్షులు ఖాజాపాషా, మబ్బు రాజు, ఎర్ర ఆనంతి, మౌలాన, సుదర్శన్, అశోక్, ఖాదీర్, కుదురత్, రావుల నర్సిములు, డాక్టర్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# పార్కు స్థలాన్ని రక్షించుకోవడానికి సుప్రీంకోర్టు దాకా వెళ్తాం - బృందావన్ కాలనీ నేతలు-

- తప్పుడు పత్రాలతో పార్కు స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని అసోసియేషన్ నేతల ఆరోపణ
- పంచాయతీ అధికారులు 430 గజాలు రిజిస్ట్రేషన్ చేస్తే 717 గజాలు ఆక్రమించుకున్నారని కాలనీవాసుల ఆరోపణ



రాజేంద్రనగర్, మార్చి25(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్ కాలనీలో పార్కు స్థలాన్ని కాపాడుకోవడానికి అవసరమైతే సుప్రీంకోర్టు దాకా వెళ్తామని బృందావన్ కాలనీ అసోసియేషన్ నేతలు ప్రకటించారు. ప్రజా ప్రయోజనాల రీత్యా ఓ కుటుంబం నుండి స్వాధీనం చేసుకున్న 430 గజాల స్థలానికి సంబంధించి శంషాబాద్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆస్తి మార్పిడి కింద 430 గజాలు రిజిస్ట్రేషన్ చేస్తే తప్పుడు పత్రాలతో 717 గజాల మేర స్థలాన్ని కబ్జా చేశారని వారు ఆరోపించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఆస్తి మార్పిడి కింద పార్కు స్థలాన్ని బదలాయించిన వ్యవహారంతో పాటు తప్పుడు పత్రాలతో అధిక మొత్తంలో స్థలాన్ని ఆక్రమించుకున్న వైనంపై అవసరమైతే సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం కొనసాగిస్తామని బృందావన్ కాలనీ అసోసియేషన్ నేతలు ప్రకటించారు. మంగళవారం నాడు శంషాబాద్ పరిధిలోని బృందావన్ కాలనీ లో మీడియాతో మాట్లాడిన కాలనీ అసోసియేషన్ నేతలు గొరిగే శేఖర్ గౌడ్, శివ, శ్రీకాంత్, అఖిల్, సాయి అనుదీప్, పృధ్వీ, వేణు రెడ్డి, మధు, సాయి తదితరులు....బృందావన్ కాలనీలోసర్వే నంబర్లు 173,174 లో చింతల అన్నపూర్ణ కుటుంబానికి గ్రామపంచాయతీ పాలకవర్గం కేటాయించిన స్థలం ముమ్మాటికి పార్కు స్థలమేనని స్పష్టం చేశారు. 2000 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ దివంగత లక్ష్మీబాయి సారధ్యంలోని గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజల అవసరాల నిమిత్తం చింతల అన్నపూర్ణ కుటుంబానికి సంబంధించిన సుమారు 430 గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్న విషయం వాస్తవమేనని వారు అంగీకరించారు. అయితే ఇందుకు ప్రత్యామ్నాయంగా ఆస్తి మార్పిడి కింద బాధిత కుటుంబానికి అప్పటి పాలకవర్గం బృందావన్ కాలనీ లోని సర్వే నంబర్లు 173,174,175 లోని పార్కు స్థలంలో 717 గజాల స్థలాన్ని ఆస్తి మార్పిడి కింద బదలాయిస్తూ తీర్మానం చేసినట్లు కాలనీ అసోసియేషన్ నేతలు తెలిపారు. అయితే నిబంధనల ప్రకారం కలెక్టర్ అనుమతి లేకుండా పార్కు స్థలాన్ని ఆస్తి మార్పిడి కింద బదలాయించే అధికారం గ్రామపంచాయతీ పాలకవర్గానికి గానీ పంచాయతీ ఈవోకు గానీ లేదన్నారు. పాలకవర్గం 717 గజాల స్థలాన్ని అన్నపూర్ణ కుటుంబానికి కేటాయిస్తూ తీర్మానం చేస్తే 2002 లో అప్పటి పంచాయతీ ఈవో వెంకటరమణ 430 గజాల స్థలాన్ని మాత్రమే ఆస్తి మార్పిడి కింద రిజిస్ట్రేషన్ చేశారని వారు గుర్తు చేశారు. ఇందుకు సంబంధించింది తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని చెప్పారు. అయితే పంచాయతీ ఈవో 430 గజాల స్థలాన్ని మాత్రమే రిజిస్ట్రేషన్ చేసినప్పుడు బృందావన్ కాలనీలోని 717 గజాల స్థలాన్ని ఏ విధంగా ఆక్రమించుకుంటారని వారు ప్రశ్నించారు. పంచాయతీ ఈవో వెంకటరమణ 430 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయగా అన్నపూర్ణ కుమారుడు చింతల రామకృష్ణ తప్పుడు పత్రాలతో430 గజాలకు బదులు 717 గజాలను ఆక్రమించుకున్నాడని బృందావన్ కాలనీ అసోసియేషన్ నేతలు గొరిగే శేఖర్ గౌడ్, శివ, శ్రీకాంత్, అఖిల్, సాయి అనుదీప్, పృధ్వీ, వేణు రెడ్డి, మధు, సాయి ఆరోపించారు. ఈ మేరకు తల్లి చింతలఅన్నపూర్ణ నుండి గిఫ్ట్ డీడ్ చేసుకున్న ఆమె కుమారుడు చింతల రామకృష్ణ... తప్పుడు పత్రాలతో ఆక్రమించుకున్న ప్లాట్ నెంబర్ 175 లోని 285 గజాల స్థలాన్ని మరొకరికి విక్రయించారని వారు ఆరోపించారు. ఈ వ్యవహారంపై హైకోర్టులోనే కాదు అవసరమైతే సుప్రీంకోర్టు దాకా వెళ్తామని ప్రకటించారు. బృందావన్ కాలనీలో పార్కు స్థలాన్ని కాపాడుకోవడానికి ఎలాంటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నట్లు బృందావన్ కాలనీ అసోసియేషన్ నేతలు ప్రకటించారు.

# చట్టబద్ధ పాలన సాగించండి లేదా దిగపోండి

- అల్లూరి సీతారామరాజు పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దప రాజన్న డిమాండ్



జగ్గంపేట మార్చి 25 (నగరనిజం న్యూస్ )రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడిన పాలక ప్రభుత్వాలు చట్టబద్ధంగా పాలన వ్యవహారాలు నడిపించాలని లేదా ప్రజలు ఇచ్చిన అధికారం నుండి పాలకులు వైదొలగాలని అల్లూరి సీతరామారాజు పోరాట సమాతి రెండు తెలుగు రాష్ట్రాల వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దప రాజన్న డిమాండ్ చేశారు. జగ్గంపేట, బూర్గుపుడిలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం మార్చి-8 ని ఎత్తిపట్టండని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ(విముక్తి)) ఇచ్చిన పిలుపులో బాగంగా ఆ సంస్థ నాయకురాలు పి.సునీత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ హరిబాబు, ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, అల్లూరి సీతారామరాజు పోరాట సమితి నాయకులు కొట్టేటి నాగేశ్వరరావు, పెద్ది లీవ్ డ్రాజ్, కొమ్మన లక్ష్మణ్ మరియు మహిళా సంఘ కార్యకర్తలు కంటే లక్ష్మీ, కొట్టేటి లక్ష్మీ, కర్నము ఏసమ్మ, పసుపురెడ్డి సూర్యవతి, బి.వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ సంఘం పీఓడబ్ల్యూ(విముక్తి) ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని మార్చి-1 నుండి 31 వరకు రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాలవారిగా జరపండని ఇచ్చిన పిలుపు ఆదివాసి ప్రజల హక్కలతో పాటు అటవీ హక్కుల సంరక్షణకు జరుపుతున్న పోరాటాల్లో అల్లూరి సీతారామరాజు పోరాట సమితి మద్దతుగా నిలబడి సంఘీభావం తెలియజేస్తుందని బి.రాజన్న ప్రకటించారు. బీహార్, ఒరిస్సా, చత్తీస్ ఘడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధం పేరుతో ఆదివాసి బిడ్డలను మావోయిస్టు నక్సలైట్లుగా ముద్రవేసి ఎన్కౌంటర్ల పేరుతో అంతమొందించడం కేంద్రంలో బీజేపి నరేంద్రమోదీ, అమిత్ షా ప్రభుత్వానికే చెల్లిందని ఎన్ చిట్టిబాబు మండిపడ్డారు. తరతరాలుగా వారి సంస్కృతిని, సాంప్రదాయాను కాలరాచి, లక్షలాది మంది సైనిక బలగాలచే ఈదేశ పౌరులు అయినా ఆదివాసి ప్రజల జీవించే హక్కులను కాలరాయడం అమానుషం, అప్రజాస్వామికం అని అన్నారు. ఇప్పటికైన దుర్మార్గమైన సైనిక చర్యలకు స్వస్థి పలికి, ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న మారణహోమాన్ని వెంటనే సిహెచ్ హరిబాబు ఆపాలని కోరారు. స్త్రీపురుష సమానత్వం, సమాన పనికి సమాన వేతనంతో పాటు తమపై జరిగే అన్నిరకాల దోపిడీ, పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా వర్గపోరాటాలలో బాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా శ్రామిక మహిళాలోకానికి పి.సునీత పిలుపు నిచ్చారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో వేయాలని 26న జంతర్ మంతర్లో భారీ ప్రదర్శన



న్యూ ఢిల్లీ మార్చి 25 (నగరనిజం న్యూస్ )అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆద్వర్యం లో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో వేయాలనే సంకల్పంతో మార్చ్ 26 ఉదయం 9 గంటలకు వందలాది కళాకారులతో దేశంలోని వందలాది కళాకారులతో భారీ ఎత్తున ఢిల్లీ జంతర్ మంతర్లో భారీ ప్రదర్శన జరుపుతున్నట్లు అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారులు ఆళ్ళ రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలో జంతర్ మంతర్ లో సన్నాహక మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ధూమ్ ధాం కార్యక్రమం నిర్వహించారు.

# టీడీపీకి పూర్వవైభవం తీసుకురావాలి

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, రాష్ట్ర పొలిట్బ్యూరో సభ్యుడు బక్క నర్సింహ్మలు..



మొయినాబాద్, మార్చ్ 25(నగర నిజం): తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకు వచ్చేందుకుపార్టీ శ్రేణుల కష్టపడి పనిచేయాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, రాష్ట్ర పొలిట్బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహ్మలు సూచించారు. ఇప్పుడున్న రాజకీయాలు బాగా లేవని, యువతను రాజకీయాల్లోకి తీసుకువస్తే మార్పుసాధ్యమవుతుందన్నారు. మొయినాబాద్ మండల టీటీడీపీ ఇంచార్జ్ ఎల్గని యాదయ్య గౌడ్ మంగళవారం షాద్ నగర్ బక్కని నర్సింహ్మలును ఆయన ఇంట్లో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. వచ్చే స్థానిక సం స్థల ఎన్నికల్లో యువతకు అవకాశాలు కల్పిస్తే రాజకీయాల్లో మార్పు సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయడు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ వన్ఎలక్షన్ విప్లవాత్మక మార్పుకు నాంది

**● బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు**



ఖమ్మం : మార్చి 25, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ఆదేశానుసారం ఒకటో పట్టణ అధ్యక్షులు గడిల నరేష్ ఆధ్వర్యంలో ఒకే దేశం – ఒకే ఎన్నిక భారతదేశంలో ఏకకాలిక సంస్కరణ ఎన్నికల కార్యశాల కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు పాల్గొని ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ – వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు అని ఎన్నికల సంస్కరణలలో అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలియజేశారు . ఎన్నికల వ్యయాన్ని తగ్గించి అభివృద్ధికి బాటలు వేయొచ్చు అని అన్నారు . అదేవిధంగా బిజెపి నాయకులు ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ నాయకులు అవగాహన చేసుకుని డివిజన్ల వారీగా పోలింగ్ బూతుల వారీగా ప్రజలకి తెలియచేయాలని కోరారు . అంతేకాక బీజేపీ నాయకులు ప్రతీ ఒక్కరు ఒక సైనికునిలా పని చేయాలని అన్నారు . అధికారపార్టీ చేసిన బూటకపు వాగ్దానలను ఎండగట్టలన్నారు . ప్రతీ ఒక్కరు గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని రాబోగు రోజుల్లో ఖమ్మం ఖిల్లా పైన కూడా కాషాయం జెండా ఎగిరే దిశగా ప్రతీ ఎన్నికకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ మంద సరస్వతి , కో కన్వీనర్ తుమ్మ శివ , అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య జిల్లా నాయకులు శేఖర్ రాజేష్ గుప్తా వీరభద్ర ప్రసాద్ వెంకటనారాయణ సతీష్ రిగాన్ ప్రతాప్ సతీష్ గుప్తా బెనర్జీ టౌన్ నాయకులు రాము జగదీష్ ఖాదర్ ఫణికుమారి నాగమణి వెంకటలక్ష్మి జనార్దన్ శ్రీనివాస్ రామచంద్రం శ్రీనివాస్ గుప్తా మనోజ్ స్వర్ణ వాణి శ్రావణి లు పాల్గొన్నారు .

# శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి ఆద్వర్యంలో కోటి గోటి తలంబ్రాల శోభయాత్ర





ఖమ్మం : మార్చి 25, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : కమాన్ బజార్ వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి ఇందిరా నగర్ పర్ణశాల వరకు శ్రీ రామనామ జపనామంతో ఆ భద్రాద్రి రామయ్య అనుగ్రహంతో తయారు చేసిన కోటి తలంబ్రాల శోభయాత్ర ను శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి అధ్యక్షురాలు వద్దే లక్ష్మి ఆద్వర్యంలో అంగరంగ వైభోగంగా కోలాటాలు , దండ్య , భజన బృందాల తో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరాస్వామి , ఖమ్మం , మహబూబాద్ ఇన్స్పెక్టర్ రెంటల సమత , ఈఓ శ్రీకాంత్ , వెంకటేశ్వర స్వామి ఆలయం ఈఓ వేణుగోపాలచర్యులు , ఆలయ సిబ్బంది , పలుదేవలయ ఈఓ లు మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు వేములపల్లి సీతారాంబాబు పోలాస్ శ్రీనివాస్ చోడవరపు కిషోర్ చోడవరపు పుండరీ వేల్పుల సుధాకర్ వీరవెల్లి రాజేష్ అరవపల్లి విద్యాసాగర్ నాళ్ళ బాలు బోయినపల్లి చంద్రశేఖర్ కందుల శ్రీ కృష్ణ గర్నూతి దీపక్ సాయి బజన మండలి గన్నవరపు నాగేశ్వవు లు పాల్గొని ప్రారంభించరు . ఈ కార్యక్రమంలో పలు భక్త బృందాల నుండి సుమారుగా 2000 వేల మంది భక్తులు పాల్గొన్నారు సీతా రాములు లక్షణ హనుమంత్ వేష ధారణ భక్తులను ప్రత్యేకంగా ఆకర్షింప చేశాయి . గత నాలుగు సంవ్సరాలుగా శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాలు ఖమ్మం లో శోభయాత్ర పూర్తి చేసుకుని భద్రాచలం వెళ్లి ఆలయ అధికారులు , అర్చకుల సమక్షం లో తలంబ్రాలు అందచేయటం జరుగుతున్నదని అదేవిధంగా ఈ సంవ్సరం 2 కింటలు పైన ఇవ్వటం జరుగుతుందని శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి అధ్యక్షురాలు వద్దే లక్ష్మి అన్నారు . ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు వి పూర్ణచంద్రచేశర్ యం వెంకటరమణ వి వెంకటేశ్వర్లు రేవతి ఎన్ నాగమణి శ్రావణి ఉమ టోటల్ సమితి సభ్యులు పాల్గొన్నారు .

# భక్త రామదాసు ధ్యాన మందిరంలో సేవా కార్యక్రమం

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేలకొండపల్లి ఎస్ఐ, పి. సంతోష్**



ఖమ్మం : మార్చి 25, ( నగర నిజం ప్రతినిధి ):నేలకోండపల్లి గ్రామంలోని భక్త రామదాసు ధ్యానమందిరం వద్ద భక్త రామదాసు విద్వాత్ కళాపీఠం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పేదలు, వికలాంగులు, వయోవృద్ధులు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు కలిపి మొత్తం 60 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేలకొండపల్లి ఎస్ ఐ, పి సంతోష్, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ కుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుసాధు రాధాకృష్ణ మూర్తి నన్చెర్ల దేవీప్రసాదు, వాసం లక్ష్మయ్య, మన్నె కోటేశ్వరరావు, ఓరుగంటి నారాయణరావు, పెండ్యాల గోపాలకృష్ణ మూర్తి, పూజారి రమేష్ ఆచార్యులు గార్లు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మహిళా సాధికారతకు వాసవి మహిళా మండలి పాత్ర అభినందనీయము “సబితా ఇంద్రారెడ్డి”



దిల్ సుఖ్ నగర్, మార్చి 25 (నగర నిజం): మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్లో వాసవి కాలనీలో ఏర్పాటు చేసిన అష్టలక్ష్మి మహిళా మండలి రజతోత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతతో కలిసి ఆమె ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, వాసవి మహిళా మండలి గత 25 సంవత్సరాలుగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మహిళా సాధికారతకు దోహదపడుతోందని ప్రశంసించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మండలి సేవా కార్యక్రమాలను ఆమె హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు ఈపూరి రాజ్యలక్ష్మిని సన్మానించారు. అలాగే, వాసవి కాలనీ అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, కార్పొరేటర్లు రాధా ధీరజ్ రెడ్డి, రంగ నర్సింహ గుప్తా, అష్టలక్ష్మి ఆలయ చైర్మన్ సోమ సురేష్, మహిళా మండలి కార్యదర్శి అరుణ, కోశాధికారి మేఘమాల, కాలనీ వాసులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి, ఆర్కేపురం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# మీర్పేట్‌లో ఇంటి పన్నుల తగ్గింపుకు బీజేపీ రిలే నిరాహార దీక్ష



బడంగ్‌పేట్, మార్చి 25 (నగర నిజం): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికంగా ఉన్న ఇంటి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న ఉదయం 9 గంటలకు మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు బీజేపీ ప్రకటించింది. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ నిర్ణయం వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు వినతిపత్రాలు అందజేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు విమర్శించారు. ఇంటి పన్నులు తగ్గించేవరకు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కొనసాగిస్తామని, దీక్షలో కాలనీవాసులు, కాలనీల అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు



మహేశ్వరం/నగర నిజం: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణపురం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే, మహేశ్వరం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు యూసుఫ్ ఖాద్రి, అక్బర్, కళ్యాణ్ యాదవ్, ఇస్మాయిల్, దాంతోజు నరసింహ చారి, పెద్దవూర సైదులు, ఫజిల్ ఖాద్రి, పింటు, విప్లవ రెడ్డి, కలిం, సబ్దర్, మతీన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పీకర్ డిలైట్ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ ప్రారంభం



**చండూరు, మార్చి 25 (నగర నిజం):చండూరులోని సాయిదుర్గ కాంప్లెక్స్‌లో స్పీకర్ డిలైట్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ లెక్చరర్ బొట్ట గిరి నిర్వహించే స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ ప్రారంభం కానున్నాయి.ఈ తరగతుల్లో విజువల్ ప్రెజెంటేషన్, డైలీ ప్రాక్టీస్ సెషన్లు, పబ్లిక్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్, డిబేట్స్, రోల్ ప్లే, పోస్టర్ ప్రజెంటేషన్స్, ఫ్లూయెన్సీ డెవలప్‌మెంట్, డైలీ డైస్ ఎక్స్పీరియన్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, రీడింగ్ ,రైటింగ్ క్లాసెస్, హ్యాండ్ రైటింగ్ మెరుగుదల వంటి అంశాలు బోధించనున్నారు.ఆసక్తి కలిగిన వారు సమీపించేలా నిర్వాహకులు సూచించారు.**

# ఇక్ఫాయ్, టి-హబ్ ఫౌండేషన్ అవగాహన ఒప్పందం






హైదరాబాద్, మార్చి 25 (నగర నిజం ) : పరిశ్రమ–విద్యారంగ సంబంధాలను మరింత దృఢపరచడానికి ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్‌కు చెందిన ఇక్ఫాయ్ అంకుర శిక్షణ సంస్థ, టి–హబ్ ఫౌండేషన్‌తో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

ఈ ఒప్పందానికి సంబంధించిన పత్రాల మార్పిడి శంకర్పల్లిలోని ఇక్ఫాయ్ ప్రాంగణంలో జరిగింది. ఇక్ఫాయ్ తరఫున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎల్.ఎస్. గణేష్, టి–హబ్ తరఫున ఛీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ సుజిత్ జాగీర్దార్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, అధ్యాపకులు, టి–హబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**● విద్యార్థులకు విస్తృత అవగాహన**

ఇక్ఫాయ్ ఇంకుబేటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయినాథ్ మణికొండ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎల్.ఎస్. గణేష్, పరిశ్రమ మరియు విద్యారంగం మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడంలో ఈ ఒప్పందం సహాయపడుతుందని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, పరిశోధకులకు తమ ఆలోచనలను మెరుగుపరుచుకునే వేదికగా ఇది నిలుస్తుందని వివరించారు. ఇక్ఫాయ్ విద్యాసంస్థలు టెక్నాలజీ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో నూతన ఆవిష్కరణలకు తోడ్పడుతున్నాయని, ఈ ఒప్పందం ద్వారా ఆ కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

**● స్టార్టప్‌ల అభివృద్ధికి ప్రోత్సాహం**

టి–హబ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ సుజిత్ జాగీర్దార్ మాట్లాడుతూ, స్టార్టప్‌ల ఎదుగుదలకు టి–హబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఇక్ఫాయ్‌తో అవగాహన ఒప్పందం ద్వారా ఉన్నత విద్యారంగంలో తమ భాగస్వామ్య నిబద్ధతకు మరింత బలం చేకూరిందని తెలిపారు. వ్యాపార రంగంలో స్థిరపడాలని ఆకాంక్షించే విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే అవకాశాన్ని ఈ ఒప్పందం కల్పిస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో టి–హబ్ ప్రతినిధులుగా సీనియర్ ఇన్వెస్టర్ అండ్ స్టార్టప్ ఫండ్ సీనియర్ డైరెక్టర్ దేవిశెట్టి చింటిరెడ్డి, ఛీఫ్ డెలివరీ ఆఫీసర్ ఫణి కొండెపూడి పాల్గొన్నారు. ఇక్ఫాయ్ రిజిస్ట్రార్ విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు కూడా హాజరయ్యారు.

# హయత్‌నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల “క్షణక్షణం వేడెక్కుతున్న పోటీ”

బొడ్డు బిక్షపతి గౌడ్



హయత్‌నగర్ , మార్చి,25 (నగర నిజం ) : హయత్‌నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల ప్రక్రియ గురించి అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్ వెల్లడించారు. ఈసారి ఎన్నికలు హోరాహోరీగా జరుగనున్నట్లు తెలుస్తోంది. అధ్యక్ష పదవికి మోడెమ్ ప్రభాకర్ గౌడ్, బొగ్గుల రామకృష్ణ రెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రధాన కార్యదర్శి పదవికి బండి నరేష్, రామ్మోహన్ పోటీ పడుతుండగా, సహాయ కార్యదర్శి పదవికి బోడిగే అంజయ్య, మహేందర్ రెడ్డి, శంకర్లు బరిలో ఉన్నారు. గ్రంథాలయ కార్యదర్శి స్థానానికి ఈసారపు సైదులు, యాదయ్య, సైదిరెడ్డి పోటీ చేస్తున్నారు. కోశాధికారిగా తొర్పునూరి ఈశ్వర్, బాలిరెడ్డి పోటీలో ఉన్నారు. ఆటలు, సంస్కృతి కార్యక్రమాల కార్యదర్శి పదవికి రాజేష్, నర్సింహా పోటీ పడుతున్నారు. మహిళా కార్యదర్శి స్థానం కోసం చెరుకు సుమలత, సరితా, నాగలక్ష్మిల మధ్య పోటీ నెలకొంది. ఈ ఎన్నికల్లో మొత్తం 7 కార్యవర్గ సభ్యుల పదవులకు 9 మంది పోటీ పడుతున్నారు. గత ఏడాది ఏకగ్రీవంగా ఎన్నికలు ముగియగా, ఈసారి పోటీ తీవ్రంగా మారింది. అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేసి హయత్‌నగర్ కోర్టు ప్రాంగణం ఆసక్తికరంగా మారింది.

# నీటి సమస్యను పరిష్కరించిన వజ్రాల రమేష్



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 45 వనపర్తి జిల్లా కేంద్రంలో 24వ వార్డులో గత వారం రోజుల నుంచి పైపు పగిలి వాటర్ లీకేజ్ ఉండడం వలన కాలనీలో ఉన్న ప్రజలకు సరిపడా నీళ్లు రాకపోవడంతో సమాచారం తెలుసుకున్న ప్రజా సేవకులు వజ్రాల రమేష్ మంగళవారం నా దగ్గర ఉండి మరమ్మతులు చేయించడం జరిగింది. దీంతో నీటి సమస్యను పరిశీలించిన వజ్రాల రమేష్ ను కాలనీ ప్రజల అభినందించారు.

# ఉత్తమ ఉద్యోగులను అభినందించిన హయత్ నగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్లు





హయత్ నగర్/నగర నిజం : హయత్ నగర్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్లుగా బాధ్యతలు స్వీకరించిన వి. శంకర్, ఎస్. మాధవి హయత్నగర్-1 డిపోను సందర్శించి, ఫిబ్రవరి నెల ఉత్తమ ఉద్యోగుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ఉద్యోగుల అభివృద్ధికి, శ్రేయస్సుకు సంస్థ కృషి చేస్తుందని, ఉద్యోగులు అంకితభావంతో పనిచేయడం ద్వారా సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లగలమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఫిబ్రవరి నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్, కండక్టర్, మెకానిక్‌లకు నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ్, సహాయ మేనేజర్లు విజయకుమారి, సత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**హయత్నగర్-1 డిపోలో అగ్ని సురక్షణ, నీటి సంరక్షణ అవగాహన**

**హయత్నగర్-1 డిపోలో అగ్ని ప్రమాదాలు నివారించడం, నీటి వనరులను సంరక్షించడం లక్ష్యంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.**

- **అగ్ని సురక్షణ:**

**అగ్ని ప్రమాదాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించడం.**
**ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ అలారాలు, వాటర్ స్ప్రింక్లర్లను అందుబాటులో ఉంచడం.**
**అగ్ని ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ అందించడం.**
**భవనం నుంచి బయటికి వెళ్లే మార్గాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం.**

- **నీటి సంరక్షణ:**

**నీటి వాడకాన్ని తగ్గించి, వ్యర్థ నీటి వినియోగాన్ని నిరోధించడం.**
**వర్షపు నీటిని సేకరించి ఉపయోగించడం.**
**నీటి సంరక్షణపై ఉద్యోగులకు ప్రత్యేక మార్గదర్శకాలు అందించడం.**

- **శిక్షణ మరియు అవగాహన:**

**ప్రతి నెలా అగ్ని భద్రత, నీటి సంరక్షణపై సదస్సులు నిర్వహించడం.**
**డిపో ఉద్యోగులు, మేనేజ్‌మెంట్, సమాజానికి ఈ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీయం రాజశేఖర్, హయత్నగర్ ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.**

# కళా సిల్క్ మెగా హ్యాండ్లూమ్ ఎక్స్పో ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన





ఆర్కే పురం/నగర నిజం : ఆర్కే పురం డివిజన్ పరిధి అల్కాపురిలోని అల్కాపురి భవన్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కళా సిల్క్ మెగా హ్యాండ్లూమ్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ఈనెల 18వ తేదీ నుండి వచ్చెనెల 7వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా కళా సిల్క్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు వికాస్ జెన్ మాట్లాడుతూ సంప్రదాయలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను ధరించాలని చేనేత కార్మికులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ ఎగ్జిబిషన్లో హ్యాండ్లూమ్ బెడ్ షీట్స్, కాశ్మీర్ సిల్క్ సారీస్, వుడ్ ఐటమ్స్ కాది షర్ట్స్, అతివలు మెచ్చే ఆభరణాలు, వన్ గ్రామ్ గోల్డ్, కొండపల్లి బొమ్మలు, ఆర్గానిక్ ఫుడ్, చేనేత కార్మికులు తయారుచేసిన అన్ని దుస్తులు మంచి క్వాలిటీతో అందుబాటు దరల్లో డిస్కౌంట్ లలో లభిస్తాయని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9392714400 సంప్రదించాల్సిందిగా సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

- వేలాదిగా తరలివచ్చిన ముస్లిం సోదరులు
- హాజరైన సీనియర్ నాయకుడు, తండ్రి విఠల్ రెడ్డి, బాబాయ్ శ్రీశైల్ రెడ్డి



నగర నిజం తాండూరు ప్రతినిధి మార్చ్ 25:::: వికారాబాద్ జిల్లా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో క్లాసిక్ గార్డెన్లో ముస్లిం సోదరులకు మంగళవారం సాయంత్రం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముస్లిం సోదరులు వేలాదిగా తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి రోహిత్ రెడ్డి తండ్రి, బీఆర్ఎస్ సీనీయర్ నాయకులు విఠల్ రెడ్డి, బాబాయ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డిలు హాజరయ్యారుఈ ఇఫ్తార్ విందుకు తాండూరు పట్టణంతో పాటు వివిధ మండలాలకు చెందిన ముస్లిం సోదరులు భారీ ఎత్తున తరలివచ్చారు. విఠల్ రెడ్డి, శ్రీశైల్ రెడ్డి, పార్టీ నేతలు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి ఉపవాస దీక్షలను విరమింప జేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండగలో భాగంగా నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యతను చాటుతాయన్నారు. పండగను అందరు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, నాయకులు పట్లోళ్ల నర్సింలు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పు(నయూం), మండలాల అధ్యక్షులు నర్సిరెడ్డి, వీరేందర్ రెడ్డి, పాండురంగా రెడ్డి, మైనార్టీ పెద్దలు యూనుస్ ఖాన్, కమల్ అతహర్, ఖుర్షీద్ హుస్సేన్, ముస్తఫా పటేల్, ముక్తార్ నాజ్, సయ్యద్ షుకూర్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు కేఎల్ఆర్





మహేశ్వరం మార్చి 25 (నగరనిజం) :సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దళిత న్యాయవాది ఇజ్రాయిల్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గత సోమవారం నగరంలోని చంపపేట్ సమీపంలో దస్తగిరి అనే నిందితుడు ఇజ్రాయిల్ ను దారుణంగా హత్య చేయబడ్డ సంగతి తెలిసిందే మంగళవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరులో ఇజ్రాయిల్ అంత్యక్రియల్లో కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఇజ్రాయిల్ పార్థివ దేహం పై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి ఇజ్రాయిల్ అని ఆయన కొనియాడారు. ఇజ్రాయిల్ కుటుంబ సభ్యులకు తన ప్రాఘాడ సానుభూతి తెలియజేసి కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని ఆయన తెలిపారు. క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం జరిగిన అంత్యక్రియల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, పిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్, ఏనుగు జంగారెడ్డి,అందుగుల సత్యనారాయణ, మద్ది కరుణాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, చేపంగి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# చెంగోల్‌లో..వైభవంగా శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం





నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 25::వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం చెంగోల్ గ్రామంలో మంగళవారం శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, గోపూజ, అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉమాదేవి, ఇంద్రసేనారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భావనోళ్ల నీలమ్మ, హన్మయ్యలు అన్నదాన కార్యక్రమం జరిపారు.ఈ కళ్యాణోత్సవంలో ఆలయ అధ్యక్షులు వడ్డె కృష్ణయ్య , భక్తులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజాపూర్‌లో..శ్రీ నాగుల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

- వైభవంగా బోనాల కార్యక్రమం



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 25::::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని యాలాల మండల పరిధిలోనిగిరిజాపూర్ గ్రామంలో శ్రీ నాగుల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం, బోనాల కార్యక్రమం మంగళవారంనాగుల పోచమ్మ ఆలయ కమిటీ,గ్రామ పెద్దలు, యువకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొని ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం బోనాలతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరి నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో దౌలాపూర్ తాజా మాజీ సర్పంచ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాములు, జనార్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రఘు రెడ్డి, రాములు, లక్ష్మయ్య, బి.వెంకటేష్, రాంచందర్ గౌడ్, అనంతప్ప, సూరి, ఫకిరప్ప, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిని కోల్పోవడం దళిత జాతికి తీరని లోటు

- ఎలక్ట్రిషన్ గా పనిచేసే వ్యక్తి ఇంత ఘోరంగా చంపడం ఏంటి
- ఇజ్రాయిల్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ



మహేశ్వరం మార్చి 25 (నగరనిజం) :దళిత న్యాయవాదిని కోల్పోవడం దళిత జాతికి తీరని లోటు చేకూరిందని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో న్యాయవాది ఇజ్రాయిల్ అంతక్రియలో ఆయన పాల్గొన్నారు. ఇజ్రాయిల్ మృతదేహానికి పూలమాలతో ఘన నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రాగాడ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఇజ్రాయిల్ హత్య వెనుక బలమైన కారణం ఉండి ఉంటుందని అనుమానించారు. రాష్ట్ర ప్రభుత్వం హత్య వెనుక ఎవరున్నారనేది కమిటీ వేసి చట్టపరంగా నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ హత్య జరిగిన తీరును చూస్తే కచ్చితంగా అనుమానించాల్సిన పరిస్థితి ఉందని ఆయన అన్నారు. కేవలం ఒక ఎలక్ట్రిషన్ పని చేసుకునే వ్యక్తి ఇంత దారుణంగా చంపడం అనేది నమ్మశక్యంగా లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత జర్నలిస్ట్ వత్తుల రఘుపతి ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు రావు గళ్ళ బాబు గట్ట గల ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనొల్ల నరసింహ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి, హనుమ గల చంద్రయ్య నందిగామ నరసింహ జంగయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE


# తాండూరు మున్సిపల్ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 25:::: తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా వరుసగా రెండోసారి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూరు మున్సిపల్ సమస్యలపై ప్రస్తావించి గళమెత్తినారు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో కోట్పల్లి ప్రాజెక్టు టూరిజంపై, నిన్న జరిగిన సమావేశంలో తాండూర్ మున్సిపల్ సమస్యలైన డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలపై సభా అధ్యక్షుని దృష్టికి తీసుకురావడం జరిగింది. రాష్ట్ర శాసనసభ సమావేశంలో అవకాశం వచ్చిన ప్రతిసారీ తాండూరు సమస్యల ప్రస్తావన, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లేవ నేత్తుతున్నారు. రాబోవు రోజుల్లో తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి రూపురేఖలు మార్చాలనే గట్టి సంకల్పంతో, మా నియోజకవర్గం ప్రజలు అందరూ నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన, మా తాండూర్ నియోజకవర్గ అభివృద్ధికి సాధ్యమైనంత ఎక్కువ నిధులు అందించి మా అభివృద్ధికి సహకరించగలరని ముఖ్యమంత్రి వర్యులను, సభాధ్యక్షులను ఈ సందర్భంగా విన్నవించారు.

# సురవరం సుధాకర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బొడ్డుపల్లి కృష్ణ



నాగోల్/నగర నిజం : సురవరం పేదలవరం విద్యార్థి నాయకుడి నుండి అంతర్జాతీయ నాయకుడు వరకు తనదంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న మహా మేధావి భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులలో ఒకరు శ్రీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు సీపీఐ ప్రజా సంఘాల రాష్ట్ర సబ్ కమిటీ సభ్యులు హైదరాబాద్ బొడ్డు పల్లి కృష్ణ తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.బాలస్వామి కి పురస్కారం అవార్డు

- ఉగాది పురస్కారం....



నారాయణపేట,మార్చి 25,( నగర నిజం ): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి చెందిన అవార్డు గ్రహీత డాక్టర్ కే. బాలస్వామి కీ విశ్వవాసు నామ ఉగాది పురస్కరించుకొని మిత్రమా ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుడు ప్రముఖ కవి డాక్టర్ కే. బాలస్వామి కి ఉగాది పురస్కారం 2025 మహబూబ్నగర్ భారత స్కౌట్ అండ్ గైడ్స్ అసోసియేషన్ భవనంలో తెలంగాణ మహిళ సాహిత్య సంస్కృతిక సమస్త, అదేవిధంగా ప్రమీల శక్తిపీఠం హైదరాబాదు వారి ఆధ్వర్యం లో గజల్ చారిటబుల్ ట్రస్ట్, సేవ్ టెంపుల్స్ భారత సంయుక్త వారి ఆధ్వర్యంలో అవార్డు పురస్కారాన్ని అందజేయడం జరిగింది. డాక్టర్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే బాలస్వామి రచించిన సమో సెల్ఫీ పద్య కావ్యం ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య మానస చెన్నప్ప చేతుల మీదుగా గ్రంథ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ అవద నిని శ్రీమతి చుక్కయ్య పల్లి శ్రీదేవి, సమస్త ప్రధాన కార్యదర్శి మేకల అనురాధ,లు వివరించారు.


# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు ఆర్ సీ గౌడ్...



నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 25 :::వికారాబాద్ జిల్లాతాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి నర్సమ్మ అనారోగ్యం కారణంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న తాండూర్ మండల బీఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు ఆర్సీ గౌడ్, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, నర్సమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా రూ.5000లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామపెద్దలు, యువ నాయకులు, ఆర్సీ గౌడ్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన అధ్యక్షులు ఎర్ర యాకన్న





కూకట్ పల్లి మార్చి 25:(నగర నిజం ప్రతినిధి నగేష్) :కూకట్పల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న విలేకరులందరూ తమ సభ్యత్వం నమోదు చేసుకోవాలని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న సూచించారు. 25వ తేదీ మార్చి 2025 మంగళవారం రోజున సాయంత్రం 6 గంటలకు కూకట్పల్లి వివేకానంద నగర్ ప్రాంతంలోని వడ్డేపల్లి కమలమ్మ భవనంలో ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధ్యక్షులు ఎర్ర యాకన్న ప్రారంభించారు. ఈ నెల మార్చి నెల 31వ తేదీ వరకు సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, మరిన్ని వివరాలకు 9100764716, 9063214441 ఈ ఫోన్ నెంబర్స్ కి సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

## చాయ్ భాస్టర్ షాప్ ని సందర్శించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి



**మెదక్ బ్యూరో/ నగర నిజం: సోమవారం రోజున తూప్రాన్ లోని ప్రారంభోత్సవం అయిన చాయ్ భాస్టర్ షాప్ ని సందర్శించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి .**

# ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి

- రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్
- శివంపేట్ మండల కేంద్రంలో పీహెచ్. సీ , కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలన



మెదక్ బ్యూరో /నగర నిజం: మార్చి 25, 2025ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని, రోజువారి మెనూను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ జిల్లా శివంపేట మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శివంపేట మండలంలో దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలు. కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు., పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు,.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు.,అనంతరం మండలంలో కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు ముందుగా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి స్టోర్ రూమ్ లో పప్పు దినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినిలకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు , అనంతరం తరగతి గదులలో విద్యార్థినిల విద్య సామర్థ్యాలను ప్రశ్నలతో జవాబులతో పరీక్షించారు.విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయం మున్సిపల్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులతో స్నేహభావం పెంపొందుతుంది -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు -

- కలెక్టరేట్లో టి జి టి ఏ టి జి ఆర్ ఎస్ ఏ అధికారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు.
- ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.




మెదక్ బ్యూరో/ నగర నిజం: మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లో టి జి టి ఏ టి జి ఆర్ ఎస్ ఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అల్లా దయతో అందరు సుఖశాంతులతో,సహోదర భావం తో మెలగాలని ఆకాక్షించారు. ఇఫ్తార్ విందు తో ఉద్యోగుల్లో స్నేహభావం పొందుతుందన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. అల్లా కృప అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి జి టి ఏ అధ్యక్షురాలు షేక్ హసీనా,జనరల్ సెక్రటరీ నజీమ్ ఖాన్ , టి జి ఆర్ ఎస్ ఏ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్.హేమంత్, కలెక్టరేట్ ఏ. ఓ. పరమేష్ ,అందోల్ తహసీల్దార్ విష్ణుసాగర్ , జిల్లా అధ్యక్షులు మర్రి ప్రదీప్, జనరల్ సెక్రటరీ . ప్రవీణ్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.ఇఫ్తార్ విందులో కలెక్టరేట్లోని వివిధ శాఖల కు చెందిన ముస్లిం మైనారిటీ ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దుబాయ్- హైదరాబాద్ విమానంలో ప్రయాణికుడి హల్చల్

- విమానం గాల్లో ఉన్నప్పుడు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ తెరిచేందుకు ప్రయత్నం
- భయాందోళనకు గురైన ప్రయాణికులు
- విమానం శంషాబాద్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్
- నిందితుడు మహమ్మద్ ఖాదర్ ఉస్మాన్ ను అదుపులోకి తీసుకున్న సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది
- ఆర్జీఐఏ పోలీసులకు అప్పగింత, కేసు నమోదు
- నిందితుడు హైదరాబాద్ కాలా పత్తర్ వాసిగా గుర్తింపు





రాజేంద్రనగర్, మార్చి 25(నగరనిజం ప్రతినిధి):దుబాయ్ నుండి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడు హల్చల్ సృష్టించాడు. విమానం గాల్లో ఉండగానే కల్లు తాగిన కోతిలా గంతులేసిన సదరు ప్రయాణికుడు... ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ ను తెరిచేందుకు దుస్సాహసం చేశాడు. ప్రయాణికుడి హల్చల్ తో విమానంలోని ప్రయాణికులు బెంబేలెత్తిపోయారు. మరోవైపు శంషాబాద్ విమానాశ్రయం ఏటీసీ అధికారులకు సమాచారం అందించిన విమానం సిబ్బంది.... విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది.... నిందితుడు మహమ్మద్ ఖాదర్ ఉస్మాన్ ను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే... శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ లోని కాలాపత్తర్ ప్రాంతానికి చెందిన నిందితుడు మహమ్మద్ ఖాదర్ ఉస్మాన్ (58) ఇటీవల సౌదీ అరేబియా (ధామన్) కు వెళ్లాడు. ఈ మేరకు మంగళవారం నాడు సౌదీ అరేబియా నుండి ఇండిగో విమానంలో హైదరాబాద్ కు బయలుదేరాడు. అయితే విమానం మరికాసేపట్లో శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ అవుతుందన్న సమయంలో నిందితుడు మహమ్మద్ ఖాదర్ ఉస్మాన్ కల్లు తాగిన కోతిలా రంకె లేసాడు. విమానం గాల్లో ఉన్నప్పుడే విమానంలోని ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ ను తెరిచేందుకు ప్రయత్నించాడు. దీంతో విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మరోవైపు విమానం లోని ఎయిర్ లైన్స్ సిబ్బంది ఈ విషయంపై వెంటనే ఏటీసీ అధికారులకు సమాచారం అందించి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. దీంతో అప్రమత్తమైన ఎయిర్పోర్ట్ భద్రతా సిబ్బంది (సిఐఎస్ఎఫ్) విమానం ల్యాండ్ కాగానే నిందితుడు మహమ్మద్ ఖాదర్ ఉస్మాన్ ను అదుపులోకి తీసుకుని శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసుల కు అప్పగించారు. ఈ మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకుని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎయిర్పోర్ట్ పీఎస్ సీఐ బాలరాజు వెల్లడించారు.

## పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతోగ్ కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి







మెదక్ బ్యూరో / నగర నిజం: సిద్దిపేట 25 మార్చి 2025. పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట లోని తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ మరియు కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ముఖ్య అతిధిగా పాల్గొని సివిల్ సర్వీస్ ప్రిలిమినరి పరీక్ష, మెయిన్స్ పరీక్షలలో ఉండే పేపర్లు మార్కుల విధానము, ఇంటర్వ్యూ కు ఎలా సిద్ధం అవ్వాలి, రిఫరెన్స్ పుస్తకాలుగా ఏమీ ఉపయోగపడతాయి, నోట్స్ తయారు చేసుకునే విధానం గురించి సుమారు రెండు గంటలపాటు సమగ్రంగా వివరించారు. పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని అన్నారు. డిగ్రీ తర్వాత విద్యార్థులకు ఎలాంటి కెరీర్ ఎంచుకోవాలో కొంత గంధగోళంగా ఉంటదని ఇప్పుడే స్పష్టమైన ఆలోచనతో కెరీర్ ప్లాన్ చేసుకోవాలన్నారు. యూపిఎస్సి సివిల్ సర్వీస్ పరీక్షలకు కు సిద్ధం అవలేకునేవారు. ప్రిలిమ్స్, మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ 3 స్టేజ్ లకు ప్రిపేర్ కావాలన్నారు. పరిక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకో ప్రిపరేషన్ ప్రారంభించాలన్నారు. వీలైతేగ్ కోచింగ్ తీసుకోవడం లేకపోతె సొంతగా ప్రిపేర్ కావాలన్నారు. బట్టీ పద్దతిలో కాకుండా విషయ పరిజ్ఞానం పెంచుకొని దానిని పరీక్షలలో ఎలా రాయాలో ప్రాక్టీస్ చేయాలన్నారు. సబ్జెక్ట్ఈ పరిజ్ఞానం, భాష పైన పట్టు తెచ్చుకుంటే తెలుగులో నైన మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ లో రానించవచ్చని అన్నారు. ప్రతీ రోజు వార్త పత్రికలు చదువాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, తప్పులు లేకుండా అక్షరాలను స్పష్టంగా రాయడం ప్రాక్టీస్ చెయ్యాలని, ఇప్పటికే విజయం సాధించిన వారి సక్సెస్ స్టోరీస్ చదువాలని, ప్రామాణిక పుస్తకాలను చదువాలని అన్నారు. స్వయంగా తాను సివిల్స్ పరీక్షకు ఎలా ప్రిపేరై మొదటిసారే ఎలా విజయం సాధించింది విద్యార్థులను ఆకట్టుకునేలా వివరించి వారిలో స్పూర్తిని నింపారు. అలాగే డిగ్రీ కాలేజ్ విద్యార్థుల కొరకు సివిల్ సర్వీస్ ప్రిపేర్ అవడానికి అవుసరమైన బుక్స్ ను అందిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. డిగ్రీ విద్యార్థుల కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి సివిల్ సర్వీసెస్ పై అవగాహన కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత మరియు అధ్యాపకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ మరియు టీ.ఎస్.కే.సి కోఆర్డినేటర్ డాక్టర్ జె. ఉమామహేశ్వరి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.అయోధ్య రెడ్డి, డాక్టర్ గోపాల సుదర్శనం, డాక్టర్ సి.హెచ్ మధుసూదన్, పరిపాలన అధికారి సులేమాన్, పిట్ల దాసు, డా.లీలావతి, మహేష్ తో పాటు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాచకొండ పోలీసు కుటుంబాలకు భద్రత నిధి నుండి ఆర్థిక సహాయం అందజేసిన సిపి సుధీర్ బాబు





రాచకొండ/నగరనిజం: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న సందర్భంగా మరణించిన ఇద్దరు పోలీసు అధికారుల కుటుంబాలకు భద్రత నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు అందజేశారు.అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ హరీష్ బాబు, అంబర్పేట ఆర్మ్ హెడ్క్వార్టర్ కానిస్టేబుల్ బాలకృష్ణ ప్రమాదవశాత్తూ మరణించగా, వారి కుటుంబాలను రాచకొండ సీపీ పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎల్బీ నగర్లోని రాచకొండ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రత నిధి ద్వారా హరీష్ బాబు భార్య ప్రియాంకకు 3,99,160, ఇద్దరు మైనర్ పిల్లలకు చెరి 2 లక్షలు, బాలకృష్ణ తండ్రి సత్తయ్యకు 3,99,160, తల్లి జయమ్మకు 3,99,160 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు, మరణించిన పోలీసు సిబ్బందికి రావాల్సిన పెన్షన్ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని మినిస్టీరియల్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.కార్యక్రమంలో రాచకొండ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శివకుమార్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. భద్రా రెడ్డి, మరణించిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ పి ఆర్ డి- మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా భాగ్యలక్ష్మి ఎన్నిక



వనపర్తి జిల్లా: నగర నిజం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పీ ఆర్ డి) మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సు మార్చి 22,23 తేదీల్లో హైదరాబాద్ లో జరిగింది.15 జిల్లాల నుండి 100 మంది మహిళా వికలాంగులు హాజరు అయ్యారు.సదస్సులో రాష్ట్రంలో మహిళా వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరిగింది.మహిళా వికలాంగుల సమస్యలపై దశలవారీగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహించాలని, మహిళా వికలాంగులపై వేధింపులు, అత్యాచారాలు అరికట్టాలని, సకలాంగుల మహిళలతో సమానంగా మహిళా వికలాంగులకు అవకాశాలు కల్పించాలని, ఇందిరా మహిళా శక్తి పథకంలో 5శాతం కేటాయించాలని సదస్సు తీర్మానం చేసింది.ఈ సదస్సులో నర్పన్ ఎన్ పి ఆర్ డి మహిళా విభాగం రాష్ట్ర కమిటీ 27మందితో ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది.వనపర్తి జిల్లా నుండి కో కన్వీనర్ గా భాగ్యలక్ష్మి, కమిటీ సభ్యులు మంగమ్మ, లక్ష్మి ఎన్నిక అయ్యారు

## శివగంగ కాలనీ పార్కును మున్సిపల్ అధికారులు స్వాధీనం



హయత్నగర్/నగరనిజం: హయత్నగర్ మండలంలోని మన్సూరాబాద్ విభాగంలో ఉన్న శివగంగ కాలనీలోని పార్కు స్థలం కబ్జాకు గురైనట్లు నిర్ధారణ అయిందినీ, కాలనీలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ స్థలాన్ని శివం హిల్స్ కాలనీకి చెందిన బద్ధం చంద్రారెడ్డి కబ్జా చేశాడని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) అధికారులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు మున్సిపల్ (పురపాలక) అధికారులు సహాయ పోలీసు అధికారి (ఏసీపీ) శ్యాంసన్, పట్టణ ప్రణాళిక అధికారి (టీపీవో) అక్బర్ మంగళవారం నాడు కాలనీలో పరిశీలన నిర్వహించారు. సంబంధిత వ్యక్తి ఇంటి పత్రాలు, స్థల కొలతలను పరిశీలించిన అనంతరం, పార్కు స్థలం అక్రమంగా ఆక్రమించబడినట్లు తేలింది.దీంతో అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి, కబ్జా చేయబడిన స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ప్రహరీగోడ నిర్మించి, పార్కును అభివృద్ధి చేస్తామని కాలనీ కమిటీకి హామీ ఇచ్చారు. ఈ పరిణామంపై కాలనీ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టుచీర శుభ కార్యముల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



హైదరాబాద్: నగర నిజం మార్చి 25 ప్రతినిధి(ఎర్రమను బాలరాజు)హైదరాబాద్ కొండాపూర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం నాడు జరిగిన పెద్దమందడి మండలం మనిగిళ్ల గ్రామానికి చెందిన మంగలి వెంకట్రాములు ఆహ్వాన మేరకు మనవరాలు యశస్విని పట్టుచీర కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారుపిల్లల జీవితాల్లో ముఖ్యమైన రోజులను ఈ విధంగా నిర్వహించుకోవడం శుభసూచకమని, ఇలాంటి ఆనందాలు వారి భవిష్యత్తులో మరుపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో మనిగిళ్ల గ్రామ సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల మహేష్, ఆర్యభవన్ శ్రీను, చీర్ల శేఖర్, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బకెట్ నీళ్ళలో శవమై తేలిన పసికందు

- మైలార్ దేవ్ పల్లిలో 15 రోజుల పసికందు అనుమానాస్పద మృతి
- చిన్నారిని మంచం పై పడుకోబెట్టి స్నానం కోసం బాత్రూం కి వెళ్లిన తల్లి విజ్జి
- స్నానం ముగించుకుని వచ్చేసరికి బకెట్లో శవమై తేలిన చిన్నారి
- అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు





రాజేంద్రనగర్, మార్చి 25(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జోన్ మైలార్దేవ్పల్లి పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అభం శుభం ఎరుగని 15 రోజుల పసికందు అనుమానాస్పద స్థితిలో బకెట్లో శవమై తేలింది. మరోవైపు చిన్నారి మృతికి తల్లిదండ్రులకు కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.... తమిళనాడు రాష్ట్రానికి చెందిన మనీ విజ్జి దంపతులు నాలుగేళ్ల క్రితం బతుకుదెరువు కోసం రాజేంద్రనగర్ ప్రాంతానికి వలస వచ్చారు. ఈ మేరకు మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అలీనగర్ వద్ద జయ కో బిస్కెట్ తయారీ కంపెనీలో మనీ ఉద్యోగం చేస్తూ అక్కడే లేబర్ క్వార్టర్స్ లో నివసిస్తున్నారు. వీరికికు 15 రోజుల క్రితం ఆడ కూతురు జన్మించింది.అయితే మంగళవారం నాడు విజ్జి తన 15 రోజుల పసికందును మంచంపై పడుకోబెట్టి స్నానం కోసం బాత్రూం కి వెళ్ళింది. అయితే స్నానం ముగించుకొని బయటకు వచ్చి చూసేసరికి మంచంపై పడుకోబెట్టిన చిన్నారి బకెట్లో ఉన్న నీటిలో పడి విగత జీవిగా పడి ఉంది. దీంతో స్థానికులు అపస్మారక స్థితిలో ఉన్న చిన్నారిని హుటాహుటిన స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరోవైపు మంచంపై పడుకున్న చిన్నారి బకెట్లో ఉన్న నీటిలో పడి మృతి చెందడం అనేక సందేహాలకు తావిస్తోంది. ఎవరైనా కావాలని చిన్నారిని బకెట్లో ముంచి చంపారా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. రంగంలోకి దిగిన పోలీసులు..... వివిధ కోణాల్లో దర్యాప్తు సాగిస్తున్నారు.ఈ మేరకు అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కరెంటు సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన చీర్కపల్లి గ్రామస్తులు



వనపర్తి జిల్లా : నగర నిజం మార్చి 25 కోడేరు మండలం చీర్కపల్లి గ్రామంలో గత కొంతకాలంగా ఎస్సీ కాలనీలో లో ఓల్డ్ ఏజ్ కరెంటు ఉండడంతో ఆ కాలనీవాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డి గోపుల పరుశురాములు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డికి విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఏఈ తో మాట్లాడి చిర్కపల్లి గ్రామానికి 25 వోల్టేజి ట్రాన్సారం మంజూరు చేయించడం జరిగింది,గ్రామస్తులు అందరూ కలిసి మూడు నాలుగు రోజులు కష్టపడి పనులు పూర్తి చేయడం జరిగింది మంగళవారం నాడు ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశిల రెడ్డి రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు మండల ఏ ఈ చేతుల మీదుగా ట్రాన్సారం ప్రారంభించడం జరిగింది వారికి చిర్కపల్లి గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యేకు , మనస్పూర్తిగా అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో బాధపెల్లి సురేష్ గౌడ్ గుంటి సురేందర్ మెడికల్ రాజు నాగిరెడ్డి నాగ శేషు జూపల్లి శేఖర్ రావు జూపల్లి భాస్కర్ రావు జూపల్లి నిరంజన్ రావు దొడ్ల కాసిమ్ రాజేష్, యదగిరి రెడ్డి,దొడ్ల చిన్నయ్య స్వామిరెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

## చిన్నపిల్లలకు చదువు మీద సంపూర్ణ అవగాహన కలిగించాలి

- లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప
- వైభవంగా లార్డ్స్ పాఠశాలలో క్రీడో కార్యక్రమం



ఇబ్రహీంపట్నం, మార్చి 25 ( నగరనిజం ) : చిన్నపిల్లలకు చిన్ననాటి నుండే చదువు మీద సంపూర్ణ అవగాహన కలిగించాలని లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ లోని లార్డ్స్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థుల ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని జరుపుకున్నారు. క్రీడో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు చేసిన ప్రయోగాలు, ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ... ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన, ఆసక్తి కలుగజేస్తే ఆ విద్య నిరంతరం ఎదుగుతుందని, అట్టి విద్యను మరచిపోవడం జరగదని, అందుకే లార్డ్స్ విద్యాసంస్థ ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానాన్ని(క్రీడో ) అవలంభిస్తుందని తెలియజేశారు. చిన్నారులను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నామన్నారు. చిన్నపిల్లలు చిన్ననాటి నుండే విద్యపై ఆసక్తిని పెంచుకునేలా చూడాలన్నారు. పిల్లలకు చదువు అద్దం పట్టేలా తయారు చేయాలన్నారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ.. లార్డ్స్ పాఠశాలలో నేర్పే చదువును చూస్తే, పిల్లల భవిష్యత్ మీద సంపూర్ణ నమ్మకం ఉందన్నారు. పిల్లల పట్ల లార్డ్స్ పాఠశాల చూపుతున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. అనంతరం స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి. కార్యక్రమంలో లార్డ్స్ స్కూల్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ మోహన్ కుమార్, ఇంచార్జి వెంగల్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 25 ( నగరనిజం ) : ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలానికే ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పనపై దృష్టి పెట్టిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పేదలకు సన్న బియ్యం పంపిణీ వంటి పథకాల అమలుకు రేవంత్ సర్కార్ సన్నద్ధం మైందన్నారు. రాజీవ్ యువ వికాస్ ఈ నెల నుండి వచ్చే ఏప్రిల్ 5 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని ఉపాధి పొందాలని ఆయన సూచించారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



ఇబ్రహీంపట్నం, మార్చి 25 ( నగరనిజం ) : శ్రీ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పపహాడ్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తనకు రాజకీయంగా ఎంపీటీసీ, ఎంపీపీగా ప్రజలకు సేవ చేసేందుకు తోడ్పాటునందించిన కప్పపహడ్ గ్రామ ప్రజలందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలందరూ సుఖ,సంతోషాలతో పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆ స్వామిని వేడుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా సుభిక్షంగా ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో తాము భాగస్వాములు కావడం అదృష్టం అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డిని, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, మండల పార్టీ అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిద రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్
- ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



ఇబ్రహీంపట్నం, మార్చి 25 ( నగరనిజం ) : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేసిన బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర పదవిలో ఉన్న బండి సంజయ్ నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరైంది కాదన్నారు. కేసిఆర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కేసిఆర్ కు బీదర్ లో దొంగనోట్ల ప్రెస్ ఉందని, ఎన్నికల్లో దొంగనోట్లు ఓటర్లకు పంపిణీ చేశారని, అందుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు ఉన్నా బండి సంజయ్ బయటపెట్టాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పెద్ద ఎత్తున ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసిఆర్ అని అన్నారు. పదేండ్ల కేసిఆర్ పాలనలో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండేవారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగమని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. కేసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయకేతనం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి నీరు ఉచితంగా సరఫరా చేయాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్
- జలమండలి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి




ఇబ్రహీంపట్నం, మార్చి 25 ( నగరనిజం ) : ప్రతి ఇంటికి మంచినీటిని ఉచితంగా సరఫరా చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్ డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీలో మాదిరిగా తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోనూ ఒక్కో ఇంటికి నెలకు 20 వేల లీటర్ల మంచినీటిని ఉచితంగా సరఫరా చేయాలని మంగళవారం జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీఓ 211 ప్రకారం మున్సిపాలిటీలో అమలు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రతి ఇంటికి మంచినీటిని సరఫరా చేయాలన్నారు. జీహెచ్ఎంసీ మాదిరిగా పురపాలక సంఘంలో కూడా నీటిని సరఫరా చేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన అధికారులు త్వరలోనే మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ రాంరెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా కోశాధికారి రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ పురుషోత్తం, యూసుఫ్ రెడ్డి, భిక్షపతి, సంజీవ రెడ్డి, బాబు, వెంకటేష్, సురేష్, రవీందర్ రెడ్డి, కృష్ణ, శేకర్ రెడ్డి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



చౌటుప్పల్ మార్చ్ 25 (నగర నిజం) : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు.స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, నవగ్రహ పూజ కార్యక్రమం నిర్వహించారు.ఉదయం 10:30 కు స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి, 11:30 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చింతల దామోదర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నర్సింహా గౌడ్, పాల్గొని స్వామివార్లకు కన్యాదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ఉష్కాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి కానుగు శేఖర్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి తొర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తొర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శులు ఎలుక రాజు మల్లేష్ ,గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు ఉదరి యాదయ్య, అనంతుల నరసింహ, నకిరేకంటి శ్రీశైలం, చెవ్వగొని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఎదునోజు చంద్రశేఖర్ చారి, ధర్మకర్తలు బత్తుల శ్రీశైలం గౌడ్, బోయ రామచంద్రం, బడుగు మాణిక్యం,పాలడుగు వెంకన్న, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఊదరి మారయ్య, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి, చిక్క నరసింహ, నాంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, దాచపల్లి రాజు, నల్ల గణేష్, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



NN
NEWS
నగరనిజం